


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శనివారం 3 జనవరి 2026    7 పేజీలు




## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన
# జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా పర్యటించి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుడు నిర్మించుకుంటున్న ఇంటిని పరిశీలించారు. ఇంటి నిర్మాణ పనుల పురోగతిని గమనించిన కలెక్టర్, లబ్ధిదారుడితో మాట్లాడి పనుల వివరాలను తెలుసుకున్నారు. నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు, తీసుకున్న రుణ వివరాలు, దశల వారీగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధుల కేటాయింపు పరిస్థితి, గతంలో నివసించిన ప్రాంతం, ప్రస్తుతం చేస్తున్న పని తదితర అంశాలపై లబ్ధిదారుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, నాణ్యతతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా (మిగతా 2లో)



## వాహనాల నిలుపు సముదాయ షెడ్డును ప్రారంభించిన
# జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా పోలీస్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని వాహన విభాగంలో నూతనంగా నిర్మించిన వాహనాల నిలుపు సముదాయ షెడ్డును జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, శుక్రవారం రోజున ఘనంగా ప్రారంభించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న పోలీస్ వాహనాలు ఎల్లవేళలా సిద్ధంగా ఉండేలా, క్రమబద్ధంగా నిలిపివుంచే ఉద్దేశ్యంతో ఈ వాహనాలు వర్షం, ఎండ వంటి వాతావరణ ప్రభావాలకు లోను కాకుండా భద్రంగా ఉండే విధంగా ఈ షెడ్డును నిర్మించడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ వాహనాలు తక్షణమే అందు బాటులో ఉండటం చాలా ముఖ్యమని, అందుకే ఈ వాహనాల నిలుపు సముదాయ షెడ్డును ఏర్పాటు



చేసుకొని ప్రారంభిం చడం జరిగిందని తెలిపారు. ఈ చర్య వల్ల పోలీస్ స్పందన వేగం మరింత పెరిగి, ప్రజలకు త్వరితగతిన మరియు సమర్థవంతమైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. మోటర్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, ఆర్ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో మిగిలిపోయిన మరమ్మతులను
# వెంటనే పూర్తి చేయాలి
## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మాణ దశల్లో పెండింగ్ లో ఉన్న టాయిలెట్లను త్వరగా పూర్తి చేయాలి. పాఠశాలల టాయిలెట్ల నిర్మాణంపై సమీక్ష సమావేశం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. పాఠశాలల టాయిలెట్ల నిర్మాణంపై శుక్రవారం డీఈఓ, సీపీఓ, డీఆర్డీఓ, ఏపీడీ, ఈఈ పీఆర్ (కామారెడ్డి) బాన్సువాడ అధికారులతో సమావేశం నిర్వహించి, పెండింగ్లో ఉన్న పాఠశాలల టాయిలెట్ల నిర్మాణానికి సంబంధించిన జాబితా పై ఆరా తీశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణ పనుల పురోగతి వేగవంతం చేయాలని అన్నారు. పెండింగ్లో (మిగతా 2లో)



## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం
# యువకుడి దుర్మరణం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులో 44వ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల కేంద్ర శివారులో ఉన్న ఇండియన్ పెట్రోల్ బంకు లో పనిచేసే చలిమెడ శేఖర్(29) అక్కడికక్కడే మృతి చెందాడు. నిజామాబాద్ వైపు వెళ్తున్న పెట్రోల్ ట్యాంకర్ స్కూటీపై వెళ్తున్న శేఖర్ ను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.





## ఎల్లారెడ్డిలో విస్తృతంగా
# వాహనాల తనిఖీ
## -జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అంబేద్కర్ చౌరస్తాలో ప్రత్యేక తనిఖీలు
## - సర్కిల్ ఇన్స్పెక్టర్ డి రాజారెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం ఎల్లారెడ్డిలో సర్కిల్ ఇన్స్పెక్టర్ డి రాజారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా ఎల్లారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వాహనాలను ఆపి క్షుణంగా పరిశీలించారు.
ఈ తనిఖీల్లో భాగంగా వాహనదారుల వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (అర్ సీ), ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను పరిశీలించారు. వాహనాలపై పెండింగ్లో ఉన్న (మిగతా 2లో)

# రక్తదానం చేసిన బి టాపర్ స్కూల్ డ్రైవర్

**- అభినందించిన జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివ కుమార్, ముదాం శ్రీధర్ పటేల్**

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రి లో రక్తహీనత తో చికిత్స పొందుతున్న సాగరిక అనే మహిళకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు "జిల్లా రక్తదాతల సేవాసమితి" నిర్వాహకులను సంప్రదించడంతో కామారెడ్డి లో గల బి టాపర్ స్కూల్ డ్రైవర్ షేక్ అజీమ్ పాషా గారి సహకారంతో వారికి ఓ పాజిటివ్ రక్తం సకాలం లో అందచేయడం జరిగింది. ఎప్పుడంటే అప్పుడు వచ్చి రక్తం ఇస్తూ సాటి మనిషి ప్రాణాలను కాపాడటంలో కామారెడ్డి రక్తదాతల సేవా సమితి రాష్ట్రంల్లోనే ఆదర్శంగా నిలుస్తుంది అని,ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ యువత మానవత్వంతో స్వఛ్ఛేద రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావా లని తెలుపడం జరిగింది ఈ సందర్బంగా ఒక్క ఫోన్ కాల్ చేయగానే వచ్చి రక్తదా నం చేసి



కామారెడ్డి డ్రైవర్లకే ఆదర్శం గా నిలిచిన అజీమ్ నీ జిల్లా రక్తధాతల సేవా సమితిలి నిర్వాహ కులు బోనగిరి శివకుమా ర్, ముదాం శ్రీధర్ పటేల్ అభినం దించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ గుండెల్లి ప్రశాంత్, ప్రసాద్, పేషంట్ కుటుంబసభ్యులు ,KBS బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాలకవర్గ సభ్యులను సన్మానించిన అంబేద్కర్ సంఘ సభ్యులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ అంబేద్కర్ సంఘ సభ్యులు నూతన పాలకవర్గ సభ్యులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు చేపూరి అశోక్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసేందుకు పాలకవర్గ సభ్యులకు తమ వంతుగా సహకారం ఉంటుందన్నారు. ఈ సందరరేగా గ్రామ సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉపసర్పంచ్ వినోద్ గౌడ్, వార్డు సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంధా లయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి హాజరై నూతన పాలకవర్గ సభ్యులను అంబేద్కర్ సంఘ సభ్యులను అభినందించాడు. ఈ కార్యక్ర మంలో అంబేద్కర్ సంఘ కార్యవర్గ సభ్యులు, మాల సంక్షేమ సంఘ అధ్య క్షులు కడారి శ్రీనివాస్, మరియు కార్యవర్గ సభ్యులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిన్నారులకు బలమైన పౌష్టికాహారాన్ని అందించాలి

**సూర్య- బిక్కనూర్**



అంగన్వాడీ కేంద్రాలలో అందించే బలమైన పౌష్టికాహారాన్ని చిన్నారులకు తల్లిదండ్రులు తినిపించాలని, మండల వైద్యాధికారి దివ్య చెప్పారు. శుక్రవారం మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో చిన్నారుల ఎత్తు బరువును ఆయా అంగన్వాడి టీచర్లు ఆరోగ్య సిబ్బంది కలిసి కొలిచారు. ఈ సందరరేగా చిన్నారుల తల్లిదండ్రులకు ఎత్తు బరువు విషయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదింటి కుటుంబాన్కి ఆర్థిక సహాయం చేసిన గ్రామపంచాయతీ పాలకవర్గం

**సూర్య కామారెడ్డి**



కన్నాపూర్ గ్రామ పంచాయతీ వర్కర్ కరికే నర్సింలు వాళ్ళ అమ్మ గారు మరణించడం జరిగింది వారి కుటుంబానికి ఆర్థిక కంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం వాళ్ళు గొల్ల మహేష్ సర్పంచ్ గారు. పంచాయతీ కార్యదర్శి లావణ్య గారు యాత్వంత్ రావు ఉపసర్పంచ్ గారు. శగా నవీన్. హరీష్. ప్రశాంత్. లావణ్య. రవళి. విజయ.గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బిక్షపతి గారు తమ వంతు సహాయం గా రూపాయలు 20500 ఇరువై వేల ఐదు వందల రూపాయలు ఇవ్వడం జరిగింది.

## కలెక్టర్ కు స్వాగతం పలికిన రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్

**- గ్రామాభివృద్ధికై కలెక్టర్ పలు సలహాలు, సూచనలు చేశారు**

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి గ్రామాన్ని సందర్శించిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి గ్రామ అభివ ృద్ధి కి కావాల్సిన సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ నవీన్ గ్రామపం చాయతీ పాలకవర్గంతో పాటు ప్రభుత్వ అధికారు లు పాల్గొనడం జరిగింది, తరచుగా మా గ్రామానికి రావాలని మనసూర్తీ గా హృదయ పూర్వకంగా గ్రామస్తుల సమక్షంలో కలెక్టర్ గారికి శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అభివృద్ధిలో ముందు ఉండాలి

**సూర్య వేల్పూర్**



సాహెబ్ పేట సర్పంచ్ ఉప సర్పంచ్ ఎన్నికైనటువంటి వారిని భీంగల్ శ్రీ శివ సాయి హాస్పిటల్ యాజమాన్యం సన్మానించింది. సందర్బంగా నూతన సర్పంచ్ నవీన్ యాదవ్ కు శాలువా కప్పి అభినందించారు. గ్రామ అభివృ ద్ధి లో ముందుండాలని మండలంలోని ప్రథమ స్థాయిలో అన్ని రంగాల్లో ముందు ఉండాలని అన్నారు. అనంతరం శ్రీ శివ సాయి హాస్పిటల్ కాల మానిని సర్పంచ్ ఆవిష్కరించారు. సన్మానం చేసిన హాస్పిటల్ యాజమాన్యానికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్ గ్రామ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తన వంతుగా క ృషి చేస్తానని, జిపిఏ పోచయ్య చెప్పాడు. శుక్రవారం గ్రామ సర్పంచ్ తుడుం పద్మ స్వామిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధరి శంకర్, సముద్రాల కిరణ్,తుడుం ప్రేమ్ కుమార్,వంక కిరణ్,తుడుం ప్రదీప్,షేక్ సోహైల్ పాల్గొన్నారు.

## జిల్లా విద్యాధికారి పర్యటన

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని ఎంఆర్పి ఎంపీపీ ఎస్ జెడ్పిహెచ్ఎస్ వేల్పూర్ పాఠశాలలను జిల్లా విద్యాధికారి అశోక్ ఆకస్మికంగా పర్యవేక్షించారు. అలాగే భవిత సెంటర్ను కూడా పర్యవేక్షణ చేశారు. పాఠశాలల్లోని విద్యార్థుల సామ్యర్థాలను పరిశీలించడం జరిగింది. అలాగే మండలంలో పాఠశాలల గురించి మండల విద్యాధికారిని రేణుకను అడిగి తెలుసుకున్నారు. ఈయన తో ప్రధానోపాధ్యాయులు రాజన్న ఎమ్ ఆర్పి సిబ్బంది క ృష్ణమూర్తి, సంతోష్, అనురాధ, ఝాన్సీ, మౌనిక, శ్రీను ,ఉన్నారు

## సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య,భీంగల్**



భీంగల్ మండల సర్పంచ్ ల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. మండలంలోని గ్రామాల సర్పంచుల అందరూ సమావేశమై కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా పిప్రి సర్పంచ్ అరిగేల జనార్ధన్, ఉపాధ్యక్షుడిగా పెద్దమ్మ కాడి తండా సర్పంచ్ బుక్యా రమేష్, ప్రధాన కార్యదర్శిగా పల్లికొండ సర్పంచ్ అశోక్, కార్యదర్శిగా చెంగల్ సర్పంచ్ రాజు, కోశాధికారిగా బాబాపూర్ సర్పంచ్ సమీర్, గౌరవ అధ్యక్షులుగా దేవేందర్ అరవింద్, ముఖ్య సలహాదారులుగా రాజిరెడ్డి, జనార్ధన్ లను ఎన్నుకోవడం జరిగింది.

## గ్రామ సర్పంచ్ ను ఘనముగా సన్మానించిన రెడ్డి సంఘము

**సూర్య ఇందూర్**



ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు గెలుపొందిన సుద్దపల్లి గ్రామ సర్పంచ్ రూపా & సతీష్ రెడ్డి నీ మరియు ఉపసర్పంచ్ పిట్ల క్రాంతి కుమార్ నీ ఘనంగా శాలువా తో సన్మానించిన సుద్ధపల్లి గ్రామ రెడ్డి కమిటీ సభ్యులు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ రెడ్డి కమిటీ సభ్యులు పానుగంటి జనార్ధన్ రెడ్డి, పానుగంటి చిన్నులు, చింతోల్ల రాజారెడ్డి, పానుగంటి లింగయ్య, రాజు విట్టల్ రెడ్డి,శీలం లక్ష్మణ్,పానుగంటి నరేష్, సాయికుమార్ రెడ్డి, రామచందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి,తదిత రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలం కొత్తపల్లి,చిక్లీ గ్రామాలలో అంగన్వాడీ కేంద్రలలో విద్యార్థులకు మండల విద్యాధికారి సత్యనారాయణ ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు అంగన్వాడీ కేంద్రం ద్వారా పిల్లలకు,గరిణులకు పోషకాహారం అందిస్తోం దని అన్నారు.ఈ అవకాశాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ వేములపల్లి రత్నకుమా రి,ఉపసర్పంచ్ హనుమంత్,కాంగ్రెస్ నాయకులు భరత్,విఠల్,చిక్లీ సర్పంచ్ వొరికె భూమయ్య,కార్యదర్శులు నవీన్,సాగర్,అంగన్వాడీ టీచర్లు శమంత, సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మ నర్సింహారెడ్డి మృతికి....ఘన నివాళి

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2007-2008 సంవత్సర కాలంలో ఎఫ్.ఎ.సి ప్రిన్సిపాల్ గా సేవలు అందించిన నిమ్మ నర్సింహారెడ్డి ఈరోజు అనారోగ్య కారణాల చేత పరంపదించడం పట్ల కళాశాల సిబ్బంది తీవ్ర సంతాపం వ్యక్తం చేశాయి. శుక్రవారం కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ అధ్యక్షతన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నరసింహరెడ్డి కళాశాల అభివ ృద్ధికి చేసిన సేవలను,విద్యార్థుల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను వారు గుర్తు చేస్తున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. కిష్టయ్య,వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో నూతన సర్పంచులకు ఓరియెంటేషన్ కార్యక్రమం

## -గ్రామ పాలనలో బాధ్యత, నిధుల వినియోగంపై సమగ్ర అవగాహన

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో రెండో విడత ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచుల కోసం శు క్రవారం పరిచయ వేదికతో పాటు ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పాలనలో సర్పంచుల పాత్ర కీలకమని, గ్రామానికి ప్రథమ పౌరులుగా సర్పంచులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ... గ్రామానికి సంబంధించిన అన్ని విషయాల్లో అధికారులు ముందుగా సంప్రదించే వ్యక్తి సర్పంచేనని తెలిపారు. గ్రామపంచాయతీలో జరుగుతున్న పరిపాలనా విధానాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వీధి దీపాలు, మురికి కాలువలు, పచ్చదనం, పరిశుభ్రత, గ్రామపంచాయతీ స్థలాల వివరాలు తదితర అంశాలపై సర్పంచులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులు మూడు రకాలుగా ఉంటాయని అధికారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు, గ్రామపంచాయతీ పన్నుల రూపంలో వచ్చే నిధులను గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం వినియోగించాలని సూచించారు. ప్రతి రూపాయి ప్రజల ప్రయోజనానికి ఉపయోగపడేలా ప్రణాళికాబద్ధంగా ఖర్చు చేయాలని, పారదర్శకతతో అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమన్వయంతో పనిచేయాలని సర్పంచులకు సూచించారు. ఈ ఓరియెంటేషన్ కార్యక్రమం సర్పంచులకు గ్రామ పాలనపై స్పష్టతనిచ్చి, అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అధికారులు సత్కారాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ సురేందర్, ఆర్డీఓ పార్థసింహారెడ్డి, ఎమ్మార్వో ప్రేమ్ కుమార్, ఎంపీడీవో తహేరా బేగం, ఎంఈఓ లింగాపురం రాజులు, ఎంపీఓ అతినారపు ప్రకాష్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు స్వప్న, హారతి, తో పాటు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు అధికారుల నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు జిల్లా అధికారులు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో శుక్రవారం



పలువురు జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సమిష్టి కృషితో జిల్లా ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నా రు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అందేలా అధికారులు అంకితభావంతో పనిచే యాలని సూచించారు. కొత్త సంవత్సరంలో జిల్లాలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జెడ్పీ సీఈఓ చందర్, సిపిఓ రఘునందన్, డిపిఆర్ఓ తిరుమల, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, డిఎం శ్రీకాంత్, హార్టికల్చర్ జ్యోతి, డి వై ఎస్ ఓ



వెంకటేశ్వర గౌడ్, పిడి మెప్మ శ్రీధర్ రెడ్డి, డి ఈ ఓ రాజు, ఎస్సీ కార్పొరేషన్ వెంకటేశ్వర్లు, భూగర్భజల శాఖ సతీష్, పిడి హౌసింగ్ విజయ పాల్ రెడ్డి, ఇండస్ట్రియల్ లాలూ, బిసి కార్పొరేషన్ , జయరాజ్, ఆడిట్ అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశు మందిర్ మహా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయండి సీనియర్ విద్యార్థి రంజిత్ మోహన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రీసరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థుల, ఉపాధ్యా యుల మహా సమ్మేళ నాన్ని జనవరి 4 తేదీన నిర్వహించ నున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం సభ్యుల కార్య నిర్వాహకులు, శిశు మందిర్ పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం వరకు నిర్వహించనున్నట్లు పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 1984 నుంచి ఇప్పటివరకు పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు, పాఠాలను బోధించిన ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థుల, ఆచార్యుల మహా సమ్మేళనంలో పాల్గొననున్నట్లు, నాటి మధురస్మృతులను, ఉన్నత స్థానాలకు ఎదిగిన వ్యక్తులను కలుసుకునే అవకాశముందని వారు వివరించారు. ఈ ఆత్మీయ మహా సమ్మేళనాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పతకమూరి శ్రీనివాస్ రావు, ప్రధాన వక్త గా విశ్రాంత ఆచార్య కసిరెడ్డి వెంకట రెడ్డి పాల్గొంటా రని తెలిపారు. దాదాపు 40 సం. ల నుంచి ఈ పాఠశాలలో విద్యన భ్యసించిన విద్యార్థులు, పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం కార్య నిర్వాహకులు ఆకుల భరత్, ఆకుల గోపికృష్ణ?, గాండ్ల సంతోష్, సదాశివరెడ్డి, అరుణ్, అనిల్, శిశుమందిర్ పాఠశాల నిర్వాహకులు ముప్పారపు ఆనంద్, గురువుల రణజీత్ మోహన్, అశోక్ రావు,సురేందర్ రెడ్డి, ప్రధాన ఆచార్యులు నాగభూషణం, అకడమిక్ ప్రిన్సిపల్ నగేష్, జంగం నరేష్, డా.రాహుల్ పాల్గొన్నారు.

## కవితను కలిసిన మలిదశ ఉద్యమ కారులు

**సూర్య బాన్సువాడరూరల్**



మలిదశ ఉద్యమ కారులకు కాం గ్రెస్ ప్రభు త్వం ఇచ్చిన హామీల ను రాబోయే శీతాకాల అసె oబ్లీ సమా వేశాల్లో ప్రస్తా వించాలని కోరు తూ, ఉద్యమ కారుల తరఫున ముందు వరుసలో నిలబడి పోరాడు తున్న ఉద్యమనాయకురాలు జాగృతి అధ్యక్షురాలు కవిత క్కను మలిదశ ఉద్యమకా రులు కలిసి వినతిపత్రం సమర్పించారు. తెలం గాణ జిల్లాల వ్యాప్తంగా ఉద్యమకారులను కలు స్తూ వారికి ధైర్యం,భరోసా కవిత అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ, ఉద్య మాల కోసం కవితక్క చేస్తున్న పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపా రు. పార్టీలకు,జెండాలకు అతీతంగా ఉద్యమకారుల మంతా ఏకతా టిపై నిలబడి మన హక్కులు,ఆశ యాల సాధన కోసం ఇకనైనా కష్టపడా ల్సిన అవ సరం ఉందని పిలుపు నిచ్చారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గతంలో ఎలా పోరాడామో,అదే విధంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారంటీలలో భాగంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం కవితక్కకి ఉద్యమ కారులు వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు ఉడత గంగాధర్ గుప్తా, మండల అధ్యక్షులు గంజి చందు,జిల్లా మీడియా కన్వీనర్ దండు విజయ్ కుమార్,అగ్గవే రాజు, పల్లి కొండ సాయికుమార్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**సూర్య బోధన్**

బోధన్ పట్టణంలో చేపట్టబోయే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.చిరంజీవి కోరారు.బిపి,జిఆర్‌బిఎస్,ఈసీజీ, 2డి ఎకో, డాక్టర్ కన్సల్టేషన్‌తో పాటు మందులను కూడా ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. శుక్రవారం మెగా వైద్య శిబిరానికి సంబంధించిన ఒక ప్రకటనను ఆయన విడుదల చేశారు. బోధన్ పట్టణం ఆజాం గంజ్‌లోని మార్కెట్ కమిటీ ఆవరణలో గల రైతు వేదికలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వెల్లడిరచారు. 3వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు.

## నూతన సర్పంచులకు అవగాహన సదస్సు

**సూర్య బీర్కూర్**



ఇటీవల ఎన్నికైనటువంటి నూతన సర్పంచులకు మండల పరిషత్ కార్యాల యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అవగాహన కల్పించడం జరిగిందని మండల పరిషత్ అధికారి శ్రీనిధి తెలిపారు. అనంతరం ఎన్నికైన సర్పంచులకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మెహబూబ్, సూపరింటెండెంట్ భాను ప్రకాష్, నూతన సర్పంచులు ధర్మతేజ, అనిల్, పంచాయతీ కార్యదర్శులు గంగారం, మోహన్ తదితరులు ఉన్నారు.

## పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

**సూర్య లింగంపేట్**



యాజమాన్య పద్ధతులు పాటిం చాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాకేష్ రైతులకు సూచించారు. ఆయన శుక్రవారం లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ రైతువేదికలో గ్రామ సర్పంచ్ దివిటి రమేష్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడు తూ ప్రస్తుత వాతావరణం వలన నారుమడి నాట్లు వేసిన వరి పంటలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వేసిన నారుమడిలో జింకు లోపం ఎక్కువగా కనిపించడం జరిగిందన్నారు. దీని నివారణకు 2 గ్రాముల సింక్ సల్ఫేట్, లీటర్ నీటిలో 19,19,19,అనే మందు 5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాల్సన్నారు.రైతులు గుర్తింపు కార్డులు ఇప్పటివరకు చేసుకోలేని వారు తప్పకుండా మీ సేవ కేంద్రం వద్ద లేదా రైతు వేదికలో సంప్రదించి చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం సెంట్రల్ ఫర్ ఫైనాన్షి యల్ లిటసి అధికారులు సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ప్రారంభం

**-జాతీయ సేవా పథకంలో టేక్రియాల్ గ్రామం**

**సూర్య కామారెడ్డి టౌన్**




ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్ 3( బాలికలు) ఆధ్వర్యంలో వారం రోజులు పాటు నిర్వహించే శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని శుక్రవారం టేక్రియల్ గ్రామంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాలు అలవర్చు కోవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను అవగాహన చేసుకోవటానికి ఇటువంటి శిబిరాలు దోహదపడతాయని వారు పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. శారద అధ్యాపక బృందం, వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల పొలం బాట కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నాం

**- ఎస్ ఈ రవీందర్ వెల్లడి!!**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

కర్షకుల సంక్షేమమే ధ్యేయంగా మెరుగైననా ణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కామారెడ్డి సర్కిల్ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ సూపరిండెంట్ ఇంజనీర్ రాపెల్లి రవీందర్ విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారు లు నేరుగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తారని ఈ క్రమంలో విద్యుత్ అధికారుల పొలం బాట" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపా రు.పొలం బాట ద్వారా ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 67 పొలం బాట కార్యక్రమాలు నిర్వహించామని ఆయన వివరించారు. ఈ తనిఖీల్లో గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు.[1796] వంగిన స్తంభాలను సరిచేశామని , [1495] చోట్ల లూజ్ లైన్లను (వేలాడుతున్న వైర్లు) బిగించామని చెప్పారు. [2310] మధ్య స్తంభాలను ఇంటర్పోల్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్ కాకుండా ఉండేందుకు సరైన ఎర్తింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని ఎస్సీతెలిపారు. రైతులు తాము తెలియజేసిన సూచనలు పాటించాలని ఆయన కోరారు. మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవడం వల్ల మోటార్లు ఎక్కువ కాలం మన్నికగా ఉండటమే కాకుండా నీళ్ల ప్రెషర్ మెరుగ్గా వేగంగా ఉంటుం దన్నారు. కామారెడ్డి సర్కిల్ పరిధిలోని ప్రాంతాల్లో ఉన్న విద్యుత్తు స్తంభాలను సబ్ స్టేషన్లను సరి చేయడం మెరుగైన నాణ్యమైన విద్యుత్తును కర్షకులకు అందించడం ప్రమాద రహిత సర్కిల్ గా తీర్చిదిద్దేందుకు సిబ్బంది అధికారులు శక్తివంచన లేకుండా పనిచేయడం జరుగుతుం దని వివరించారు."జీరో విద్యుత్ ప్రమాదాల కార్యక్రమం" చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. భద్రతా అధికారులు సర్కిల్లోని డి.ఈ (టెక్నికల్) అధికారులను ప్రత్యేకంగా సేఫ్టీ అధికారులుగా నియమించి, రైతుల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు . తక్కువ ఎత్తులో ఉన్న [90] ట్రాన్స్ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచాము. లైన్ల భద్రత పట్ల నాకు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని ప్రమాదకర




ంగా ఉన్న డబల్ ఫీడింగ్, లో-లెవెల్ లైన్ క్రాసింగ్లను సరిచేస్తున్నాము. ఇందులో భాగంగా ఇప్పటి వరకు [138] మార్పులు చేశామని చెప్పారు. 9.1 మీటర్ల స్తంభాలు: హార్వెస్టర్ల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట, తక్కువ ఎత్తులో ఉన్న లైన్ల స్థానంలో కొత్తగా 9.1 మీటర్ల ఎత్తున్న స్తంభాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రైతులు, వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ పనులను స్వంతంగాచేయకూడదని, ఏదైనా సమస్య ఉత్పన్నమైతే వెంటనే విద్యుత్అధికారులను సంప్రదించాలని కోరారు. రైతులకు ఎటువంటి విద్యుత్ ఇబ్బందులు తలెత్తిన వెంటనే 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. వినియోగదారులకు అత్యుత్తమ నాణ్యమైన సేవలు అందించడానికి విద్యుత్ శాఖ నిరంతరం మెరుగైన సేవలు అందించడానికి పనిచేస్తుందని ఉత్తర విద్యుత్ పంపిణీ కామారెడ్డి సర్కిల్ ఎస్సీ రాపెల్లిరవీందర్ స్పష్టం చేశారు.

## సర్పంచులు గ్రామాల అభివృద్ధికి సమర్థవంతమైన పాలన అందించాలి

**-ఎంపీడీవో నరేష్**

**సూర్య,లింగంపేట్**



సర్పంచులు సమర్థవంతమైన పాలన అందిస్తూ గ్రామాలను అభివృద్ధి దశలో తీసుకపోవాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ నూతన సర్పంచులకు సూచించారు.శుక్రవారం లింగంపేట్ రైతు వేదికలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నూతన సర్పంచ్లకు, అన్ని శాఖల అధికారులకు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.గ్రామాన్ని అభివృ ద్ధి చేసే భాగ్యపు ఒక సర్పంచ్ కే ఉంటుందని సర్పంచులు గ్రామ అభి వృద్ధిలో పాలుపంచుకోని మంచి పాలన అందించాలన్నారు.నూతనంగా కట్టుకునే ఇందిరమ్మ ఇండ్ల,పారిశుద్ధ్యం,తాగునీటి, ఇరిగేషన్,వీధి దీపాలు, ఇతరాత్ర అభివృద్ధి విషయాలపై దృష్టి పెట్టాలన్నారు.ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల నూతన సర్పంచులు,ఎంపీఓ మలహరి, వ్యవసాయ అధికారి అనిల్ కుమార్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రజనీకాంత్,మిషన్ భగీరథ ఏఈ విషు, వైద్యాధికారి హిమబిందు,ట్రాన్స్కో అధికారి నరేష్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## కలెక్టర్ కు గ్రీటింగ్స్ తెలియజేసిన షెడ్యూల్డ్ కులాల సమీకృత బాలికలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సమీకృత బాలికల వసతిగృహం విద్యార్థినులు గౌరవ జిల్లా కలెక్టర్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా తమ సహచరులతో స్వయంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డులను కలెక్టర్ కి అందజేశారు. విద్యార్థినుల శుభాకాంక్షలను కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ ఆనందంగా స్వీకరించి, నూతన సంవత్సరంలో వారు విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమం నందు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి పి.వెంకటేష్ , వసతిగృహ అధికారులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ ఎంపీని కలిసిన ప్రజాప్రతినిధులు

**సూర్య బాన్సువాడ రూరల్**



2026 నూతన సంవత్సరం సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ ని తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ, ఎత్తొండ మాజీ సొసైటీ అధ్యక్షులు,రైతు సమాఖ్య (సిఫా) రాష్ట్ర అధ్యక్షులు సోమశేఖర్ రావులు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపా రు.ఈ సందర్భంగా వారు ఎంపీ కి నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ,నియోజకవర్గ అభివృద్ధి, రైతుల సమస్యలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. ప్రజల సంక్షేమానికి కృషి చేస్తూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

## అంగన్వాడి చిన్నారులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



అంగన్వాడి చిన్నారులతో నూతన సంవత్సర వేడుకలు చిన్నారులతో కలసి కేక్ కట్ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అంగన్వాడి కేంద్రంలోని రిజిస్టర్లు, స్టోర్ రూమ్ను పరిశీలించి, అంగన్వాడి కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని, మరమ్మత్తులు చేయించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, సంబంధిత ఐ సి డి ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తుల రిమాండ్

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని పరుమల్లా తాండ, సజ్జన్పల్లి రోడ్డు ప్రాంతంలో గురువారం రాత్రి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను రిమాండ్ కు తరలించినట్లు లింగంపేట ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు.అయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి లింగంపేట్ మండలంలో పరుమల్ల తండా వైపు ఉన్న బద్ధ శ్రీను కిరణ్ షాపులో సామాను,సజ్జనపల్లి గేటు వద్ద ఉన్న రాందాస్ కృష్ణ మూర్తి గౌడ్ చికెన్ సెంటర్ లో సామాను దొంగతనం జరిగిందని ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా పరమల్లా తాండాకు చెందిన బన్సీ,రమేష్ అనే వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో తేలడంతో వారిని అరెస్టు చేసే రిమాండ్ కు తరలించామన్నారు.

## బాన్సువాడలో ఓటర్ లిస్టు పరిశీలన ప్రారంభం

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ మున్సిపాలిటీ పరిధి లోని కాలనీల్లో ఓటర్లి స్టు పరిశీలన కార్యక్రమం వేగవంతం చేశారు. శుక్రవారం పట్టణం లోని 13వ వార్డు ఓటర్ లిస్టు పరిశీలన కార్య క్రమం వార్డు ఆఫీసర్ సమక్షంలో ప్రారంభమైంది.ఈ సందర్భంగా ఓటర్ లిస్టును సమగ్రంగా పరిశీలిస్తూ, అర్హులైన ప్రతి ఓటరుకు పేరు నమోదు కావాలని,తప్పులు లేకుండా సవరణలు చేయాలని వార్డు సభ్యులు సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న వార్డు సభ్యులు ఓటర్ లిస్టు పరిశీలన ప్రక్రియను పర్యవేక్షిస్తూ, ప్రజలకు అవగాహన కల్పించారు.అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులపై అధికారులకు వివరాలు అందజేశారు.వార్డు పరిధిలోని ప్రతి ఓటరు తమ పేరు ఓటర్ లిస్టులో ఉందో లేదో పరిశీలించు కోవా లని,ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని వార్డు సభ్యులు ఈ సందరరేగా సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు యువజన నాయకులు మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-3లో ఉద్యోగం సాధించిన వారికి సన్మానం చేసిన సర్పంచ్

**సూర్య రెంజల్**



గ్రూప్ త్రీ లో ఉద్యోగాలను సాధించిన ఇద్దరికీ ఘనంగా సన్మానం చేసినట్లు సర్పంచ్ డాక్టర్ తెలంగాణ శంకర్ తెలిపారు. శుక్రవారం రెంజల్ మండలంలోని తాడి బిలోలి గ్రామపంచాయతీ కార్యాలయంలో వెలుమల శివకుమార్ ట్రాన్స్కో జూనియర్ అసిస్టెంట్ గా, అంబెం నరేష్ హెల్త్ డిపార్ట్మెంట్లో ఉద్యోగాలను పొందారని తెలిపారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ... ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ త్రీ ఫలితాలను విడుదల చేసిన వాటిలో గ్రామానికి చెందిన ఇద్దరు ఉద్యోగం సాధించడం గ్రామానికి ఎంతో గర్వకారణం అన్నారు. గ్రామంలోని యువత ప్రభుత్వ ఉద్యోగుల వైపు మొగ్గు చూపి, గ్రామానికి, తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. యువత ఉన్నత చదువుల కొరకు తాను ప్రత్యేకంగా సహాయ సహకారాలను అందిస్తానని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుద్దుస్, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి " క్రాస్ కంట్రీ " పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎంపిక

**- అభినందించిన కళాశాల అధ్యాపక బృందం**

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో,బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న "బి. హరిత " జాతీయస్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికై కళాశాల కీర్తిని చాటింది. గచ్చిబౌలి, బాలయోగి స్టేడియం హైదరాబాదులో శుక్రవారం నిర్వహించిన 11 వ.తెలంగాణ రాష్ట్ర ఛాంపియన్షిప్ పోటీల్లో హరిత ఉత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైనట్టు కళాశాల ఇంచార్జ్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 24వ తేదీన చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో జాతీయ స్థాయి పోటీల్లో హరిత తెలంగాణ రాష్ట్రం తరఫున కళాశాల ప్రతినిధిగా పాల్గొననున్నారని వారు తెలిపారు. ఈ సందరరేగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.విజయ్ కుమార్,అధ్యాపక బృందం హరితను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగటం గర్వకారణమని జాతీయస్థాయిలో కూడా హరిత విజయం సాధించి కళాశాలకు,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

